క్లుప్తంగా

మృతుడి కుటుంబానికి బీమా తక్షణ సాయం

తాళ్లపూడి: మండలంలోని ప్రక్కిలంక పంచాయతీ పరిధిలోని కాళింగపేటలో ఇటీవల సింగపురపు జానకిరావు అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు. ఆపంచాయతీ సర్పంచ్ యాళ్ల స్వప్న సూచనల మేరకు మృతుడి కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా నుంచి తక్షణ సాయంగా రూ.10 వేలు సాయం చేశారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఎస్సీ సెల్ కన్వీనర్ యాళ్ల బాబురావు చేతుల మీదుగా సోమవారం ఈ మొత్తాన్ని ఆ కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ కవిత, వైఎస్సార్ సీపీ నాయకులు ఖండవల్లి రామచంద్రం, కడవుల రజనీకుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉసులుమర్రులో ఫ్యామిలీ డాక్టర్


గర్భిణి ఇంటికి వెళ్లి వైద్యం చేస్తున్న డాక్టర్ తేజశ్రీ

పెరవలి: మండలంలోని కానూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉసులుమర్రు గ్రామంలో సోమవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ పి. తేజశ్రీ ఆ గ్రామంలోని 14 మంది గర్భిణులను పరీక్షించి, అవసరమైన వారికి మందులు అందించారు. వడదెబ్బకు బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అలాగే 86 మంది బీపీ, 59 సుగర్ వ్యాధిగ్రస్తులను, మరో 93 మంది సాధారణ రోగులను పరీక్షించి, అవసరమైన వారికి మందులు అందించారు. నడవలేని స్థితిలో ఉన్న గ్రామంలోని కొందరు రోగుల ఇళ్లకు డాక్టర్ తేజశ్రీ వెళ్లి వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో ఉసులుమర్రు సర్పంచ్ వీరమళ్ళ నాగలక్ష్మి, సూపర్‌వైజర్లు ఏజె సందాని, కేవీ నాగేశ్వరరావు, పి జ్యోతికుమారి, దుర్గాప్రసాద్ ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

లెక్చరర్ల నియామకం

నల్లజర్ల: స్థానిక హైస్కూల్ భవనంలో గతేడాది నుంచి ప్రారంభించిన జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించేందుకు ప్రభుత్వం లెక్చరర్లను నియమించినట్టు ప్రిన్సిపాల్ సీహెచ్ కోమలిచిత్ర తెలిపారు. కౌన్సెలింగ్ అనంతరం తెలుగు, ఇంగ్లిషు, గణితం, బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీలకు పీజీటీ లెక్చరర్లను నియమించినట్టు చెప్పారు. టెన్త్ పాసైన విద్యార్థులను వారి తల్లిదండ్రులు తమ కళాశాలలో చేర్పించాలని సూచించారు. ఇంగ్లిషు మీడియంలో ఎంపీసీ, బైపీసీలకు అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు.

గోగులమ్మ వారికి విశేష పూజలు

నిడదవోలు రూరల్: మండలంలోని కలవచర్ల గ్రామదేవత గోగులమ్మ వారి జాతరను పురస్కరించుకుని సోమవారం అమ్మవారి సేవ నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి గోగులమ్మను దర్శించుకున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలంకరణ ఆకట్టుకుంటున్నాయి. సమిశ్రగూడెం ఎస్సై షేక్ సుభానీ పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది ప్రధాన కూడళ్లలో బందోబస్తు నిర్వహిస్తున్నారు.

డీసీఎంఎస్‌లో ఖరీఫ్ విత్తనాల విక్రయం

నిడదవోలు రూరల్: నిడదవోలు డీసీఎంఎస్ డిపో, సమిశ్రగూడెం గోదాములో ఖరీఫ్ వరి విత్తనాల విక్రయాన్ని ప్రారంభించినట్లు బ్రాంచ్ మేనేజర్ పి.శ్రీనివాసరాజు సోమవారం తెలిపారు. బీపీటీ 5204, ఎంటీయూ 1121, సంపద స్వర్ణ విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తాడిపర్రులో మజ్జిగ చలివేంద్రం

ఉండ్రాజవరం: మండలంలో తాడిపర్రు గ్రామంలో కంకటాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవిలో వాహనదారుల, బాటసారుల దాహార్తి తీర్చడానికి ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు కంకటాల శ్రీనివాసరావు తెలిపారు. వెలగదుర్రు, తీపర్రు, తాడిపర్రు తదితర ప్రాంతాల బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు.

ఆరికిరేవులలో తాటాకిల్లు దగ్ధం


అగ్ని ప్రమాదంలో గాయపడిన వృద్ధురాలిని ఆసుపత్రికి తరలిస్తున్న ఏఎస్సై జీజీ ప్రకాష్

కొవ్వూరు: ఆరికిరేవుల గ్రామంలో సోమవారం రెండు పోర్షన్ల తాటాకిల్లు దగ్ధమైంది. ఆ ఇంట్లోని గ్యాస్ సిలిండర్ లీకై ఈ ప్రమాదం సంభవించింది. గ్రామానికి చెందిన లింగంగుంటి సంతోషం అనే వృద్ధురాలి చేతికి గాయాలయ్యాయి. రెండు గ్యాస్ సిలిండర్‌లు, స్టౌవ్‌లు, ఇంటి సామగ్రి కాలిపోయాయి. కొవ్వూరు అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. ప్రమాదంలో గాయపడిన వృద్ధురాలిని పట్టణ ఏఎస్సై జీజీ ప్రకాష్ సకాలంలో చేతులతో ఎత్తుకుని ఆసుపత్రికి తరలించారు.

పంటలకు వైఎస్సార్ జలకళ

- నన్న చిన్నకారు రైతులకు ఉచితంగా బోర్లు
- నియోజకవర్గానికి 270 మంజూరు
- ఇప్పటికే 198 ఏర్పాటు
- అన్నదాతల కన్నుల్లో ఆనందం


అన్నవరప్పాడులో వేసిన వైఎస్సార్ జలకళ బోరును పరిశీలిస్తున్న ఉపాధి హామీ అధికారులు

పెరవలి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ జలకళ పథకం అన్నదాతలకు నిజమైన వరం. సాగునీటి కోసం సన్నచిన్న కారు రైతులు పడుతున్న ఇబ్బందులను గట్టెక్కించేందుకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద సన్న, చిన్నకారు రైతుల పొలాల్లో ప్రభుత్వమే ఉచితంగా బోర్లు వేసి ఇస్తోంది. మెట్ట ప్రాంత రైతులు రూ.లక్షలు ఖర్చు చేసి తమ పొలాల్లో బోర్లు వేసినా వాటి నుంచి చుక్క నీరు రాలేదు. ఆ బోర్లు నిరుపయోగంగా మారాయి. ఇలాంటి కష్టం ఇకపై రైతులకు రానీయరాదనే ఉద్దేశంతో వారికి ఒక్క రూపాయి కూడా ఖర్చు కాకుండా ప్రభుత్వమే ఉచితంగా బోర్లు వేయటానికి వైఎస్సార్ జలకళ పథకాన్ని తీసుకు వచ్చింది.

నియోజకవర్గంలో ఎన్ని బోర్లు

వైఎస్సార్ జలకళ పథకం కింద గత రెండేళ్లలో నిడదవోలు నియోజకవర్గానికి 270 బోర్లు మంజూరయ్యాయి. వాటిలో ఇప్పటికే 198 బోర్లను రైతుల పొలాల్లో వేశారు. మిగిలిన 72 బోర్లను ప్రస్తుతం వేస్తున్నారు. ఒక్కొక్క బోరు కోసం ప్రభుత్వం రూ.1.80 లక్షల నుంచి రూ.3 లక్షల వరకూ చెల్లించింది. ఇప్పటి వరకూ వేసిన 198 బోర్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.3.96 కోట్లు ఖర్చు చేసింది. తాజాగా వేసిన బోర్లు అన్నింటికీ విద్యుత్ కనెక్షన్లు కూడా ఇచ్చారు. దాంతో రైతులకు సాగునీటి సమస్య తీరింది. విత్తు నుంచి పంట దిగుబడి వరకూ ప్రతి దశలోనూ తమకు అండగా ఉంటున్న జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి అన్నదాతలు కృతజ్ఞతలు చెబుతున్నారు.

ఈ పథకం ఎవరికి

- వైఎస్సార్ జలకళ పథకం కేవలం 2.5 ఎకరాల పొలం గల సన్న, చిన్నకారు రైతులకు మాత్రమే.
- రైతులకు 2.5 ఎకరాల పొలం లేకపోతే సామూహికంగా పక్క రైతుల పొలంతో కలుపుకుని 2.5 నుంచి 5 ఎకరాల వరకూ కలిగి ఉంటే బోరు వేసుకునే సదుపాయం ఉంది.
- రైతులకు చెందిన భూమి కేవలం ప్రభుత్వం రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలి.
- బోరు కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు బోరు కానీ లేక నుయ్యి కానీ ఉంటే అనర్హులుగా గుర్తిస్తారు.

దరఖాస్తు చేసుకునే విధానం

- అర్హత కలిగిన రైతులు దరఖాస్తుతో పాటు పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్సులతో సచివాలయానికి వెళ్ళి ఆన్‌లైన్ చేసుకోవాలి.
- ఆ దరఖాస్తును సచివాలయ వీఆర్‌ఓ ద్వారా క్షేత్ర స్థాయి పరిశీలన తరువాత కార్యదర్శి సిఫార్సుతో మండల అభివృద్ధి అధికారికి అందజేయాలి.

బోరు వేయించుకున్నాను



వైఎస్సార్ జలకళ పథకం కింద మా పొలంలో బోరు వేయించుకున్నాను. కేవలం మా పంటలకే గాకుండా చుట్టుపక్కల రైతులకు సాగు నీటిని అందిస్తున్నాం. తాగునీరు సమస్య కూడా తీరింది. ఈ పథకం మా లాంటి సన్నకారు రైతులకు ఎంతో ఉపయోగకరం.

–కోటిపల్లి శ్రీనివాస్, రైతు, అన్నవరప్పాడు, పెరవలి మండలం

వేసవి ఇబ్బందులు తొలగాయి



ప్రభుత్వం వేసిన ఉచిత బోరుతో మా పంటలకు నీటి సమస్య తీరింది. లోగడ వేసవిలో సాగు నీటికి ఎన్నోపాట్లు పడేవారం. ఈ బోరు వల్ల మా ఒక్కరికే గాకుండా చుట్టుపక్కల రైతుల అవసరాలు కూడా తీరుతున్నాయి. జగన్ ప్రభుత్వానికి ధన్యవాదాలు.

–పులగం సీతారామకృష్ణారెడ్డి, పిట్టల వేమవరం, పెరవలి మండలం

రైతు సంక్షేమమే ధ్యేయంగా..



వైఎస్సార్ జలకళతో మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రైతు పక్షపాతి అని రుజువైంది. ఈ పథకం వల్ల ప్రధానంగా మెట్ట ప్రాంత రైతులకు మేలు జరుగుతుంది. నియోజవర్గంలో దశల వారీగా అర్హత ఉన్న ప్రతి రైతుకూ ఈ పథకాన్ని వర్తింపజేసేలా చూస్తున్నాం.

–జి. శ్రీనివాస్ నాయుడు, నిడదవోలు ఎమ్మెల్యే

బస్టాండ్‌లో సీఎస్‌బీ ప్రారంభం


ఆర్టీసీ బస్టాండ్‌లో సీఎస్‌బీను ప్రారంభిస్తున్న హోం మంత్రి తానేటి వనిత

కొవ్వూరు: కేథలిక్ సిరియన్ బ్యాంకు (సీఎస్‌బీ) శాఖను కొత్తగా కొవ్వూరు ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేశారు. ఈ కొత్త శాఖను రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత సోమవారం సాయంత్రం ప్రారంభించారు. బ్యాంక్‌లోని లాకర్ గదిని, వివిధ విభాగాలను మంత్రి పరిశీలించారు. బ్యాంకు ద్వారా ఖాతాదారులకు మేలైన సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా బ్యాంకు యాజమాన్యం మంత్రిని సత్కరించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ బావన రత్నకుమారి, మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గండ్రోతు అంజనీదేవి, ఏఎంసీ మాజీ చైర్మన్ బండి పట్టాభిరామారావు, ముదునూరి నాగరాజు, వరిగేటి సుధాకర్, కౌన్సిలర్లు తోట లక్ష్మీ ప్రసన్న, మద్దిపట్ల సాయిగీత, అంకోలు లిల్లీ వెంకట పద్మలీల, వరిగేటి లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుడికి వీల్ చైర్ బహూకరణ

నల్లజర్ల: మండలంలోని ఘంటావారిగూడేనికి చెందిన వనచర్ల శ్రీనివాస్ అనే వ్యక్తి ఏడాది క్రితం జరిగిన ఓ ప్రమాదంలో గాయపడి వికలాంగుడయ్యాడు. జనసేన పార్టీ తరపున అతడికి సోమవారం రాత్రి వీల్ చైర్ అందజేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చోడసాని బాపిరాజు, రుద్రా శ్రీనివాస్, పిల్లి కాంతారావు, ఉన్నమట్ల రమేష్, ఆచంట వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు వేలివెన్నులో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు

నిడదవోలు: ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను ఉండ్రాజవరం మండలంలోని వేలివెన్నులో మంగళవారం సాయంత్రం 4 గంటలకు నిర్వహిస్తున్నట్టు మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బూరుగుపల్లి శేషారావు సోమవారం తెలిపారు. వేలివెన్ను గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ప్రారంభిస్తామన్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కె. అచ్చెన్నాయుడు, పార్టీ నాయకులు చింతకాయల అయ్యన్నపాత్రుడు, యనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చినరాజప్ప, ప్రత్తిపాటి పుల్లారావు హాజరవుతారన్నారు.

రీ సర్వేకు రైతులు సహకరించాలి

- ఎమ్మెల్యే తలారి వెంకట్రావు
- డ్రోన్ సహాయంలో దేవరపల్లిలో ప్రారంభం


భూముల రీసర్వేకు డ్రోన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

దేవరపల్లి: భూముల రీ సర్వేకు రైతులు సహకరించాలని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు సూచించారు. దేవరపల్లిలో సోమవారం ఆయన భూముల రీ సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలారి మాట్లాడుతూ రైతుల భూములను డ్రోన్ ద్వారా సర్వే చేసి సర్వే అధికారులు కచ్చితమైన హద్దులను గుర్తిస్తున్నారన్నారు. దీనివల్ల భవిష్యత్తులో భూ సమస్యలు ఉండవని చెప్పారు. ఇందుకోసం దీనికి అవసరమైన పత్రాలను అధికారులకు అందజేసి రైతులు సహకరించాలన్నారు. దేవరపల్లి మండలంలో రీసర్వే పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. గంటకు 70 కిలోమీటర్ల వేగంతో డ్రోన్ పయనించి హద్దులను ఫొటో తీస్తుందన్నారు. ఫొటో ద్వారా గ్రామ మ్యాప్ తయారు చేసి హద్దులను గుర్తించి సర్వే రాళ్లను పాతుతారని చెప్పారు. తహసీల్దార్ ఎం.రామకృష్ణ మాట్లాడుతూ మండలంలో 15 రెవెన్యూ గ్రామాల్లో 50 వేల ఎకరాల్లో రీసర్వే జరుగుతోందన్నారు. పల్లంట్ల గ్రామంలో రీసర్వే విజయవంతంగా ముగిసిందన్నారు. 14 రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే పూర్తయిందని, దేవరపల్లిలో మూడు రోజులు జరుగుతుందన్నారు. దేవరపల్లిలో 10,600 ఎకరాల విస్తీర్ణం ఉందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కడిమి వీరకుమారి, ఎంపీపీ కేవీకే దుర్గారావు, వైస్ ఎంపీపీ కేవీకే దుర్గారావు, ఎంపీటీసీ సభ్యురాలు పల్లికొండ రామలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ఎస్. రవికిషోర్, ఎంఆర్ఐ డి.వెంకటేష, సర్వేయర్లు పాల్గొన్నారు.

పిల్లలను బడిలో చేర్చాలంటూ ర్యాలీ


అనంతపల్లిలో ర్యాలీ చేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు

నల్లజర్ల: బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అవగాహన కల్పిస్తూ సోమవారం మండలంలోని అనంతపల్లి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు, సచివాలయ ఉద్యోగులు, వైద్య, ఆరోగ్య సిబ్బంది, పేరెంట్స్ కమిటీ సభ్యులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. తొలుత అనంతపల్లి ప్రాథమిక పాఠశాలలో హైస్కూల్ హెచ్‌ఎం రామారావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ 2023–24 విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్నందున ఐదేళ్ల నిండిన తమ పిల్లలను తల్లిదండ్రులు విధిగా పాఠశాలల్లో చేర్పించాలన్నారు. టెన్త్ పాసైన విద్యార్థులందరూ ఇంటర్‌లో చేరాలన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం హనుమంతరావు, హెల్త్ సూపర్‌వైజర్ సత్యనారాయణ, ఏఎన్ఎం గౌతమి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కృష్ణవేణి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ కొయ్యాన సత్యనారాయణ, వి.శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, ఆశ ,అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తాం

- ఆర్టీసీ ఎండీ ద్వారాకా తిరుమలరావు
- కొవ్వూరు డిపోలో తనిఖీలు


కొవ్వూరులో ఆర్టీసీ డిపోను పరిశీలిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకాతిరుమలరావు

కొవ్వూరు: ఆర్టీసీ ప్రయాణికులకు భవిష్యత్తులో మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు ప్రయత్నిస్తున్నామని ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారాకా తిరుమలరావు అన్నారు. కొవ్వూరు ఆర్టీసీ డిపోను సోమవారం సాయంత్రం ఆయన తనిఖీలు చేశారు. సిబ్బంది పనితీరు, ఆదాయ,వ్యయాల రికార్డులను పరిశీలించారు. డిపోను పరిశీలించాక, ప్రయాణికులకు అందిస్తున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. పలువురు ప్రయాణికులతో ఆయన మాట్లాడి సిబ్బందికి పలు రకాల సూచనలు చేశారు.ఈ సందర్భంగా ద్వారాకాతిరుమలరావు మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో 1,500 డీజిల్, వెయ్యి ఎలక్ట్రికల్ బస్సులు అందుబాటులోకి తెస్తామని ప్రకటించారు. కొవ్వూరు, గోకవరం, ఏలేశ్వరం డిపోలను పరిశీలించినట్టు చెప్పారు. ఈ మూడు డిపోల పరిధిలోనూ పల్లె వెలుగు బస్సులే అధికంగా తిరుగుతున్నాయన్నారు. ఇటీవల రావులపాలెం డిపో నుంచి గంగా పుష్కరాలకు బస్సులు నడిపామన్నారు. వేసవి సెలవుల దృష్ట్యా గుంటూరు నుంచి ఊటీకి ప్రత్యేక బస్సు సర్వీసు నడుపుతున్నామన్నారు. ప్రయాణికుల ఆసక్తికి అనుగుణంగా పలు పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలకు బస్సులు నడపాలని యోచిస్తున్నామన్నారు. ప్రయాణికులు ఆదరణను పెంచుకునేందుకు వివిధ చర్యలు తీసుకుంటామన్నారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని డిపోల్లో తాగునీటి వసతి ఏర్పాటు చేస్తున్నామన్నారు. కొవ్వూరు డిపో మేనేజర్ వైవీవీఎస్ కుమార్, ఇతర అధికారులు ఆయన వెంట ఉన్నారు.

గ్రామ వలంటీర్లు స్వచ్ఛంద సేవకులు

- ఎమ్మెల్యే తలారి వెంకట్రావు
- గోపాలపురంలో వలంటీర్లకు వందనం


గోపాలపురంలో వలంటీర్లను సత్కరిస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, నాయకులు

గోపాలపురం: గ్రామ వలంటీర్లు స్వచ్ఛంద సేవకుల వంటి వారని, వారి సేవలకు విలువ కట్టలేమని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని సోమవారం స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెలే వెంకట్రావు మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తున్న వలంటీర్ల సేవలు మరువలేనివన్నారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించిన ఘనత వలంటీర్లదే అన్నారు. అనంతరం సేవావజ్ర, సేవా రత్న, సేవామిత్ర పురస్కారాలకు ఎంపికైన వలంటీర్లను ఎమ్మెల్యే తలారి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు కాకుల పాటి లలిత, శాఫ్ డైరెక్టర్ కప్పల వరలక్ష్మి, సర్పంచ్ పైడి శిరీష, సొసైటీల చైర్మన్లు కూసం రామమోహన్‌రెడ్డి, దుగ్గిరాల రమేష్‌బాబు, ముల్లంగి శ్రీనివాస రెడ్డి, ఎస్‌కే ఖాదర్‌వల్లీ, ఎంపీడీఓ ఆర్. శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో వలంటీర్లు కీలకం


సేవారత్న అవార్డుకు ఎంపికైన వలంటీరు రాజరాజేశ్వరిని సన్మానించి ప్రశంసాపత్రం అందిస్తున్న ఎంపీపీ దుర్గారావు

దేవరపల్లి: సంక్షేమ పథకాలను ఇంటింటికీ చేరవేయడంలో గ్రామ వలంటీర్లు కీలకంగా పనిచేస్తున్నారని ఎంపీపీ కేవీకే దుర్గారావు అన్నారు. మండలంలోని దుద్దుకూరు, బందపురం గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న వలంటీర్లకు సోమవారం దుద్దుకూరు గ్రామ సచివాలయం వద్ద వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ బొంతా నాగమణి అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎంపీపీ కేవీకే దుర్గారావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వలంటీర్లకు ప్రభుత్వం ఇస్తున్న గౌరవ వేతనం తక్కువైనప్పటికీ సేవా భావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా ఎంపీపీ వలంటీర్లను ఘనంగా సన్మానించి మెడల్, ప్రశంసాపత్రం అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు కూచిపూడి సతీష్, ఎంపీడీఓ కె.ఉమామహేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు సొంటి కాశీవిశ్వనాధం, జ్యేష్ఠ సునీత, వైస్ ఎంపీపీ సాదే సుబ్బారావు, సొసైటీ అధ్యక్షులు కాండ్రు రామకృష్ణ, బందపురం గ్రామ కమిటీ అధ్యక్షులు సుంకర గంగరాజు, ఈఓపీఆర్డీ రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

చిన్న నీటి నిల్వలే దోమలకు ఆవాసాలు

ఉండ్రాజవరం: పరిసరాల్లో దోమలు పెరగకుండా ఎలాంటి నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టాలనే అంశంపై ఉండ్రాజవరంలోని రామకృష్ణ కాలనీ వాసులకు తణుకు మలేరియా సబ్ యూనిట్ అధికారి జి.వెంకటేశ్వరరావు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నచిన్న నీటి నిల్వలు దోమల పుట్టుకకు ఆవాసాలన్నారు. ఇండ్లపైన ఓవర్ హెడ్ ట్యాంకులకు విధిగా మూతలు ఉంచాలని, ఇంటి లోపల ఫ్రిజ్‌లు, కూలర్లు, ఫ్లవర్ వాజులను వారానికి రెండు సార్లు శుభ్ర పరుచుకోవాలన్నారు. ఇంటి ఆవరణలో నీరు నిల్వ ఉండడానికి అవకాశం ఉండే పనికి రాని సామగ్రి టైర్లు, పగిలిన సీసాలు, ప్లాస్టిక్ సామగ్రిని ఎప్పటికప్పుడు తొలగించుకోవాలన్నారు. కార్యక్రమంలో వార్డ్ హెల్త్ సెక్రటరీ సత్యవతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జలకాలాటలలో..



'జలకాలాటలలో ఏమి హాయిలే' అంటూ చిన్నాపెద్దా అనే తేడా లేకుండా ఈత కొడుతున్నారు. వేసవి తాపం నుంచి ఉపశమనానికి ఇలా జలాశయాల్లో ఈదులాడుతూ సేద తీరుతున్నారు. యువకులు, విద్యార్థులు గోదావరిలో, కాలువల్లో స్నానాలు చేస్తూ రిలాక్స్ అవుతున్నారు. మండలంలోని గోదావరి రేవుల్లో ఉదయం, సాయంత్రం జలకాలాడేందుకు మక్కువ చూపుతున్నారు. గోదావరి అంటే భయం ఉన్న వారు వేగేశ్వరపురం ఎత్తిపోతల పథకం కాలువలో ఈత కొడుతున్నారు. చల్లగా సేద తీరుతున్నారు.

–తాళ్లపూడి

వాలీబాల్ పోటీల విజేత మలకపల్లి జట్టు



విజేత జట్లకు బహుమతుల ప్రదానం

గోపాలపురం: స్థానిక పెద్దగూడెంలో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్మారక జిల్లాస్థాయి జూనియర్ వాలీబాల్ పోటీల్లో తాళ్లపూడి మండలం మలకపల్లి జట్టు విజేతగా నిలిచింది. నాలుగు రోజుల పాటు నిర్వహించిన పోటీలు సోమవారంతో ముగిశాయి. మొత్తం 35 జట్లు పోటీ పడ్డాయి. ద్వితీయస్థానాన్ని గోపాలపురం జట్టు, తృతీయస్థానాన్ని దేవరపల్లి మండలం సంగాయిగూడెం జట్టు కైవశం చేసుకున్నాయి. ప్రథమ బహుమతిగా రూ.15 వేల నగదును కొవ్వూరు ఫారెస్ట్ సెక్షన్ అధికారి దాసరి రాజేష్ అందించారు. ద్వితీయ బహుమతిగా రూ.12 వేల నగదును గోపాలపురం ఎంపీటీసీ వార సంగీత, తృతీయ బహుమతిగా రూ 10 వేల నగదును శాఫ్ డైరెక్టర్ కప్పల వరలక్ష్మి అందజేశారు.

20 కిలోల గంజాయితో నలుగురి అరెస్టు

గోపాలపురం: గోపాలపురంలో పోలీసులు సోమవారం 20 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా గంజాయి విక్రయం, రవాణా అభియోగాలపై నలుగురిని అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో కోరుకొండ మండలం గాడాలకు చెందిన కన్నెం బ్రహ్మయ్య, పోలవరానికి చెందిన తూరపాటి జమున, గోపాలపురానికి చెందిన యాళ్ల దుర్గా ప్రసాద్, కొయ్యలగూడేనికి చెందిన కుర్రెళ్ల నాగేంద్ర అనే వారు ఉన్నట్టు స్థానిక ఎస్ఐ కె.రామకృష్ణ తెలిపారు.

లాడ్జిలో లారీ డ్రైవర్ ఆత్మహత్య


మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

నిడదవోలు: మండలంలోని తాడిమళ్ల గ్రామానికి చెందిన కుంభంపాటి సత్తిబాబు (33) అనే లారీ డ్రైవర్ పట్టణంలోని రైల్వేస్టేషన్ సెంటర్లోని శ్రీనివాస లాడ్జిలో ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం ఆదివారం రాత్రి 9 గంటలకు అతడు లాడ్జికి వచ్చి గది అద్దెకు తీసుకున్నాడు. సోమవారం ఉదయం సత్తిబాబు గదిలో నుంచి బయటకు రాలేదు. ఈ విషయాన్ని గమనించిన లాడ్జి ఓనర్ విస్సా గణేష్ గది వద్దకు వెళ్లి చూడగా గది తలుపులు వేసుకుని కిటికీకి టవల్‌తో సత్తిబాబు ఉరివేసుకుని మృతి చెంది ఉన్నాడు. లాడ్జి యాజమాన్యం ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసు స్టేషన్ రైటర్ చింతారాజు తన సిబ్బందితో ఘటనా స్థలానికి వెళ్ళి విచారణ చేపట్టారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆర్థిక లావాదేవీలే సత్తిబాబు మృతికి కారణంగా పోలీసులు చెబుతున్నారు.

BEFORE THE HONORABLE DEBTS RECOVERY TRIBUNAL
Ground & 1st Floors, 31-31-21, Narayan Bhavan,
Sai Baba Street, Dabagarden :: Visakhapatnam-530020

O.A.No.567 / 2023

Summons under sub-section (4) of Section 19 of Act, r/w sub-rule (2A) of rule 5 of Debt Recovery Tribunal (Procedure) Rules

Between:
Union Bank of India, Main Branch, 1st Floor, Chambers of Commerce Building, Tadepalligudem, West Godavari District, AP-534101
...**Applicant Bank**

And
Sri Kuchampudi Narendra Vamsi Krishnam Raju, PAN No. BBXPK6035L, S/o Sri Subbaraju, Door No.11-59, Near Water Tank, Ganapavaram Village and Mandal, Wes Godavari District, AP-534447 and others
...**Defendants**

NOTICE TO,
Defendant No. 1
Sri Kuchampudi Narendra Vamsi Krishnam Raju, S/o Sri Subbaraju, Door No.11-59, Near Water Tank, Ganapavaram Village and Mandal, Wes Godavari District, AP-534447
Defendant No. 2
Smt.Jagani Vijaya Bhavani, W/o. Sri Rajasekhar, Door No.8-54, Salipota, Near MRO Office, Unguturu Village and Mandal, West Godavari District, AP-534411
Defendant No. 3
Smt. Srireddy Bala Tripura Sundari, W/o. Sri Srinivasa Rao, Door No.10-139, New Colony, Unguturu Village and Mandal, West Godavari District, A.P.-534411

SUMMONS FOR PUBLICATION IN NEWS PAPER

Whereas, **OA No.567/2023** was listed before Honora'ble Presiding Officer / Registrar on **21-06-2023.** Whereas this Honora' ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.1,12,07,155.28 Ps.** (Application along with copies of documents etc. annexed) In accordance with sub-section 4 of section 19 of the Act, you the defendants are directed as under :-

(i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under senior number 3A of the original application. pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course business any of the assets over which security the interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer / Registrar on **21st June, 2023 at 10.30A.M** failing the application shall be heard and decided in your absence.

Given under my hand and seal of this Tribunal on this 18th May, 2023

Signature of the Officer Authorised to Issue summons